# ఆర్‌ఆర్‌ఆర్‌కు పచ్చజెండా




ప్రతిపాదిత రీజినల్ రింగ్‌రోడ్డు నమూనా

## భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్రానికి కేంద్రం సూచన

## ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో టీఆర్‌ఎస్ ఎంపీల సమావేశం

## కార్యాచరణలోకి సీఎం కేసీఆర్ మానసపుత్రిక

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

మరో మణిహారంతో హైదరాబాద్ తళుకులీనసున్నది. రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా మారే రీజినల్ రింగురోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్)కు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో నగరం చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన ప్రాంతీయ రహదారి నిర్మాణం నిమిత్తం భూసేకరణ ప్రక్రియ ప్రారంభించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్రానికి సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాల సాధనకు టీఆర్‌ఎస్ ఎంపీలు ఢిల్లీలో ప్రయత్నాలు ముమ్మరం చేసి, విజయాలు సాధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఈ నెల 18న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసి, రీజినల్ రింగురోడ్డుకు అనుమతి విషయాలపై

మిగతా 2వ పేజీలో

నాలుగు వరుసల్లో హైదరాబాద్ చుట్టూ 338 కి.మీ. పొడవున రహదారి నిర్మాణం

తెలంగాణలోని పలు జిల్లాలతో అనుసంధానం

మెరుగుపడనున్న రవాణా సౌకర్యాలు

భవిష్యత్‌లో ఆరు లేన్లకు విస్తరణ

10 జంక్షన్లు, 10 టోల్‌ప్లాజాలు

రూ.12 వేల కోట్లతో ప్రాజెక్టు

## దేశానికే దిక్సూచిలా రైతుబంధు 3

తెలంగాణ బాటలో ఒడిశా, జార్ఖండ్.. ఒడిశాలో కాలియా పేరుతో పంట పెట్టుబడి పథకం